నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
06,జూన్,2025



## బాపట్ల జిల్లాను పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్

**బాపట్ల – నవభూమి** : బాపట్ల జిల్లాను పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు జిల్లాలో పరిశ్రమల కోసం 202 దరఖాస్తులు చేసుకోగా కమిటీ పరిశీలించి దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. 186 పరిశ్రమలకు రూ.5.72 కోట్ల రాయితీ సొమ్ము మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పుటకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు దాఖలు చేసుకున్న వారికి స్థలాల కేటాయింపులపై ప్రాంతాలను పరిశీలించాలన్నారు. ఇందు కొరకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్థలాలు కేటాయించాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం ప్రథమ స్థానం సాధించేందుకు జిల్లా నుంచి అధికారులు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాధాన్య రంగాలకు సంబంధించిన వార్షిక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డు డీడీఎం రవికుమార్, ఎల్ డి యం శివ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఫ్యాప్సియా సభ్యులు భక్తవత్సలం, తదితరులు పాల్గొన్నారు.

## పాలగుడెంలో పర్యావరణ పరిరక్షణపై కళాజాతర బృందం అవగాహన కార్యక్రమం





**దెందులూరు జూన్ 5 నవభూమి** :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దెందులూరు నియోజకవర్గం లోని పాలగుడెం, పంచాయతీ పరిధిలోని ఆశ్రమం పాల్గొని గ్రామంలో మల్కాపురం గ్రామములో మరియు ఆశ్రమం హాస్పిటల్ దగ్గరప్రశాంత్ కుమార్ అండ్ పార్టీ కళాకారులచే కళాజాత నిర్వహించడం జరిగినది.. బృందం సభ్యులు,ప్రశాంత్ కుమార్ .తిరుపతి కుమార్ పాల్గొన్నారు.

## పోతునూరు హైస్కూల్‌లో మొక్కలు నాటిన టిడిపి నాయకులు





**దెందులూరు జూన్ 5 నవభూమి** :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్, గ్రామ పార్టీ కార్యదర్శి తోట సురేష్, టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ అన్నారు. గురువారం దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ తెలుగుదేశం ఉపాధ్యక్షులు తలారి ధన్య కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు గండి రాజా, లంక అప్పారావు, జక్కుల జాన్ బాబు, బాలు, బిళ్ళ వీరస్వామి ఆగుళ్ల నాగేశ్వరరావు, సాంబశివరావు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు ,కొత్త సాంబశివరావు, ఏర్నేటి పండు, సున్నాపు వెంకట్రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## కరోనాపై అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

### అనంతపురం తొలి కేసు నమోదు కావడంతో అంతటా అప్రమత్తం

### వైద్య, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే




**అనంత పురం జూన్ 05 నవభూమి** :అనంతపురం నగరంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో వైద్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో పాటు ఫోన్ లో మాట్లాడారు. కరోనా పై నగరంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్రవాతావరణ ఉండకూడదని.. డ్రైన్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శానటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు కరోనా పై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డులు, అందులో అన్ని సౌకర్యాలు, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎవైనా అవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని.. తాను కూడా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రజలు కరోనా విషయంలో ఆందోళన చెందవద్దని అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొక్కలను నాటుతున్న సర్పంచ్ ఈశ్వరి



**ఉప్పలగుప్తం–నవభూమి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామపంచాయతీ ఏరియా నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ ఏరియా నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి నా సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు ఆకుల బుజ్జి గారు సుందనేడి వరలక్ష్మి ఆకుల సత్యనారాయణ. గ్రామ పంచాయితీ సెక్రెటరీ కె స్పందన మరియు బి దేవానందం ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘోర రోడ్డు ప్రమాదం

◆ ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు ◆ మంత్రి ఆనం దిగ్గంతి ◆ క్షతగాత్రులను వైద్యశాలకు తరలింపు





**ఆత్మకూరు నవభూమి జూన్ 5** :పొట్టకూటి కోసం కూలి పనులకు వెళుతూ బయలుదేరిన గంటలోపే ఇద్దరి ప్రాణాలు గాల్లో కలిసాయి మరో ముగ్గురు మహిళలు తీవ్ర గాయాలతో వైద్యశాల లో చేరారు మిగిలిన వారు స్వల్ప గాయాలతో హృదయపూర్వకమైన ఈ రోడ్డు ప్రమాదం గురించి తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను వివరాల్లోకివెళితే నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు పై ఏ ఎస్ పేట వైపుకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న ఆటోలు వేగంగా నెల్లూరు వైపు వెళుతున్న కారు ఢీ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తో పాటు కూలి పనులకు వెళుతున్న మరో మహిళ ఇద్దరు మృతి చెందగా మరో 7 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో వీరిని నెల్లూరు తరలించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 9 మంది మహిళలు అదే గ్రామానికి చెందిన ఆటోలో సమీప గ్రామమైన ముస్తాపురం గ్రామంలో పొగాకు గ్రేడింగ్ కూలీలుగా పనిచేసేందుకు గ్రామం నుండి బయలుదేరారు .నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఏఎస్ పేట క్రాస్ రోడ్ లో ఆటో మలుపు తిప్పుతున్న సమయంలో మర్రిపాడు నుండి నెల్లూరుకు వెళుతున్న మర్రిపాడు మండల ఎంపీపీ భర్త కారు అదుపుతప్పి ఆటోను ఢీకొన్నది .సంఘటనలో కారు ఒకవైపు ఆటో ఒకవైపు బోల్తా కొట్టి పడిపోయాయి..

ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటోడ్రైవర్ ఓనర్రైన దగ్గు మాటి పుల్లారెడ్డి(45) తోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న అజీమా (50) అనే మహిళ ఇద్దరు సంఘటన స్థలంలోని తీవ్ర గాయాల పాలై మృతి చెందారు. మిగిలిన గాయాలైన వారిని 108 వాహనంలో అంబులెన్స్ లో ఆత్మకూరు లోని జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఆత్మకూర్ సిఐ జి గంగాధర్ స్థానిక ఎస్సైలు సంఘటన స్థలాన్ని పరిశీలించి గాయపడిన వారి వివరాలు నమోదు చేసుకున్నారు. సీఐ గంగాధర్ ప్రమాద వివరాలు తెలియపరిచారు.. గ్రామానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వెంకట్రావు పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.రక్షణ చర్యలు చేపట్టాలి ప్రమాదకరమైన స్థలంగా మారిన ఏఎస్పేట క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాలు నివారణ కోసం రక్షణ చర్యలు చేపట్టాలని అక్కడున్న బోర్డులు తొలగించాలని ప్రత్యేక సేఫ్టీ చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ ఆర్డీవో పావని కి ఏ ఎస్ పేట మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా మరికొందరు విన్నవించారు. దాంతో ఆర్డీవో స్పందించి సంబంధిత అధికారులకు తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారు.


### జనసేన పార్టీ ఆధ్వర్యంలో

# మహిళలకు ముగ్గుల పోటీలు





**దెందులూరు జూన్ 5 నవభూమి** :దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఆధ్వర్యంలో జనసేన అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా దెందులూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు,ప్రజల మధ్య అంగరంగ వైభవంగా సంక్రాంతి–దీపావళి కలబోసిన సంబరాలు నిర్వహించారు.ముగ్గుల పోటీలులి:లను లిదెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో జనసేన ముఖ్య నాయకుడు పూజారి వెంకటరత్నం నాయుడు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో నిర్వహించారు. ముగ్గుల పోటీలు పెద్ద ఎత్తున జరిగాయి,మహిళలు రకరకాల రంగవల్లులతో చూడముచ్చటైన ముగ్గులు వేశారు. దెందులూరు నియోజకవర్గం లిజనసేన పార్టీ నాయకురాలతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. జనసేన నాయకుడు పూజారి వెంకటరత్నం నాయుడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ పార్టీ నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మహిళలు వేసిన ముగ్గుల పోటీలను పరిశీలించారు విజేతలకు బహుమతులు అందజేశారు.దీపావళి సంబరాలు గాలాయగూడెం గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణ సమీపంలో దీపావళి సంబరాలు మాదిరి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా అంగరంగ వైభవంగా జనసేన నాయకులు నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబరాన్ని తాకిన విధంగా దీపావళి సంబరాలు నిర్వహించారు%ా%జనసేన టిడిపి బిజెపి శ్రేణులు కలిసి ప్రజలతో సామూహికంగా దీపాలు వెలిగించి,బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గ్రామాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు సంక్రాంతి దీపావళి వేడుకలు చేసుకుంటున్నారని, వారితో పాటు మేము కూడా భాగస్వాములు అవ్వటం సంతోషంగా ఉందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ వేడుకలు ఇంత వైభవంగా జరిపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు పూజారి సీతారామ్, నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### విద్యార్థులు చిన్నప్పటి నుండి పర్యావరణ పరిరక్షణకు

## మొక్కలు నాటి వాటిని పెంచడం అలవాటు చేసుకోవాలి



**దెందులూరు జూన్ 5 నవభూమి** :పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 33వ రోజు గురువారం విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్ డి.రేణుక ఎల్లమ్మ మన్యం వీరుడు "అల్లూరి సీతారామరాజు" జీవిత చరిత్రను విపులముగా తెలియపరచి, ఈయన ది:04/07/1897లో జన్మించారు,ది:07/05/1924లో మరణించినారని, ఈయన భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి,ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు,నిరుపేదలు అమాయకులు అయిన అనుచరులతో చాలాపరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నాడు. సీతారామరాజు గారి సొంత ఊరు మోగల్లు గ్రామం ఇది పాలకోడేరు మండలం పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నది. ఇక్కడ దేశంలోనే మొట్టమొదటి అల్లూరి సీతారామరాజు విగ్రహం కలదు. ఈయన గిరిజన ప్రజల కోసం పరితపించి వారికోసం పోరాటాలు చేసినాడు గనుక ఈయనకు "మన్యం వీరుడు"అనే బిరుదు కలదు అని తెలియజేశారు.అనంతరం నరిశేపల్లి లక్ష్మీనారాయణ రచించిన"మాటలు నేర్చిన చిలుక"అనే పుస్తకం నుండి "మానవసేవే మాధవసేవ" "ఆశల పల్లకి"అనే కథలను రీసోర్స్ పర్సన్స్ అట్లూరి సతీష్ కుమార్,కుమారి నీలాద్రి నాగ పావని చదివి వినిపించి దానిలోని నీతిని తెలియజేసి విద్యార్థులచే చదివించడం,కథలు చెప్పించడం, పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. తర్వాత ఈరోజు"ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు బాల బాలికలను ఉద్దేశించి ధర్మోరక్షత రక్షిత: వృక్షో రక్షతి రక్షిత: చెట్లు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం,చెట్లను రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం,ఆరోగ్యంగా ఉందాం,కాలుష్యం నిర్మూలించుకుందాం,ప్లాస్టిక్ వస్తువులను నిషేధిద్దాం అని హితవుపలికి, వారితో కలిసి గ్రంథాలయ ఆవరణలో చెట్లను నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో 45 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు.ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. పాల్గొనిన విద్యార్థినీ విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టడం జరిగినది అని తెలియజేశారు.

# 13న అనంతపురం నగరంలో మెగా జాబ్ మేళా

◆ 50కి పైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ◆ సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం జూన్ 05 నవ భూమి** అనంతపురం నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 13న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన ద్వారా ఆయన వివరాలు వెల్లడించారు. 13వ తేది ఆర్ట్స్ కళాశాల వేదికగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో మొత్తం 50కిపైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. పది, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన వారి కోసం ఈ జాబ్ మేళా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, హైదరాబాద్, బెంగళూరుతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి యువకులు ద్వారా రిజిస్ట్రేషన్ కు ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9190100 39901, 9183413 66022, 9194906 82810 నెంబర్లకు కాల్ చేయవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఆర్ అండ్‌బి అతిథి గృహంలో మొక్కలు నాటిన అధికారులు

### ఘనంగా పర్యావరణ దినోత్సవం





**ఆత్మకూరు నవభూమి జూన్ 5** :జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరులో ఫారెస్ట్ అధికారులు ఘనంగా వన మహోత్సవం దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా మొక్కలు నాటారు. వనమహోత్సవం , పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించారు .ఆత్మకూరు రేంజ్ ఆఫీసర్ పిచ్చిరెడ్డి , సిబ్బంది ఆత్మకూరు టౌన్ టీడీపీ అధ్యక్షులు చంద్రారెడ్డి ఆత్మకూరు మునిసిపల్ కమీషనర్ , మున్సిపల్ ఛైర్పర్సన్,వార్డు కౌన్సిలర్లు, ఆత్మకూరు ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి పాలుగోన్నారు.

## డీసీసీబీ బ్యాంకు ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుకు శుభాకాంక్షలు తెలిపిన కొల్లేటి సంక్షేమ సమితి ఛైర్పర్సన్



**దెందులూరు జూన్ 5 నవభూమి** :జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి విశేషమైన కృషి చేసి ఏలూరు జిల్లా మొత్తం తెలుగుదేశం కూటమికి అనుకూలంగా వచ్చేలా పార్టీ కోసం పనిచేసిన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనీయులు డిసిసిబి ఛైర్మన్ గా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛైర్మన్ గా ఎంపీ కావడం చాలా ఆనందంగా ఉందని కొల్లేటి గ్రామాల ముద్దు బిడ్డ, పైడి చింతపాడు గ్రామానికి చెందిన మహిళ నాయకురాలు, కొల్లేరు సంక్షేమ సమితి ఛైర్ పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. ఏలూరు డిసిసిబి బ్యాంక్ ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన గన్ని వీరాంజనేయులు కలిసి దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కొల్లేటి సంక్షేమ సమితి ఛైర్పర్సన్ ముంగర ఉమాదేవి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గంధం ఆదినారాయణ భార్య మృతితో దళిత సేన తరుపున ఆర్థిక సహాయం అందజేత



**చింతలపూడి–నవభూమి** :చింతలపూడి మండలం సుప్రియన్ పేట కి చెందిన దళిత సేన సభ్యులు గంధం ఆదినారాయణ భార్య ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మరణించడంతో దళిత సేన తరుపున 25 కేజీల రైస్ బ్యాగు ను దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు చింతలపూడి పట్టణ అధ్యక్షులు మానూరు కార్తీక్ బట్టి వారి గూడెం గ్రామ అధ్యక్షులు నారుపాము రాజేష్ అందజేశారు.

## సోమశిలలో ఉచిత మెడికల్ క్యాంప్

### 80 మందికి ఉచిత పరీక్షలు





**ఆత్మకూరు నవభూమి జూన్ 5** :అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని డాక్టర్ మూర్తి క్లినిక్ (చిత్తూరు డాక్టర్ )వద్ద ఆత్మకూరుకు చెందిన డాక్టర్ బి ఎస్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఉప్పల విజయ్ కుమార్ సోమశిల శివాలయం దీర్ఘకాలం ధర్మకర్త చేతుల మీదకు క్యాంపును ప్రారంభించారు. ఫెర్నాండెస్ , విజయ మేరీ హైదరాబాద్ లాంటి ప్రసిద్ధి ఆసుపత్రిలో 12 సంవత్సరాల పని చేసిన పిడియాటిస్ట్ వైద్య నిపుణురాలు పరీక్షలను నిర్వహించారు. డాక్టర్ సిరాజ్ ఖానాం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన తల్లిదండ్రులు వారి పిల్లలకు వైద్యం చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు, ఈ క్యాంపులో చుట్టుపక్కల గ్రామాల నుండి 80 మందికి పైగా ఉచితంగా పిల్లలకు వైద్యం చేసి వాళ్ళకి కావలసిన మందులను ఉచితంగా అందజేసినట్టు తెలిపారు. డాక్టర్ సిరాజ్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ బి ఎస్ ఆర్ హాస్పిటల్ లో మీ పిల్లల ఆరోగ్యం కోసం ఎప్పుడు 24%శ%7 పిడియార్టిక్స్ నవజాతి శిశువులు ఇంటిలెన్సీ వే కేర్ క్లినిక్ , ఐసీయూ సేవలు, రక్తహీనత, కామెర్లు, ఫిట్స్ చికిత్స, పిల్లలు భౌతిక మానసిక వికాసం, పుట్టతో వచ్చే వ్యాధుల చికిత్స అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎప్పుడు అందుబాటులో ఉంటానని డాక్టర్ సిరాజ్ ఖానం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు..

# యోగ మనకు మన సమాజానికి ఆరోగ్యకరం




**అనంతపురం జూన్ 5 నవ భూమి :**లియోగాసనాలు వేయడం ద్వారా మనకు మన సమాజానికి ఆరోగ్యకరమని శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యం చేకూరుతుందని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి , తెలిపారు. గురువారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణం లో నర్సింగ్ విద్యార్థుల లతో పాటు కళాశాల సిబ్బందికి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చున్నారు.అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. లినర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు.యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు.లిఈ కార్యక్రమంలో డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, నర్సింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ అనంతమ్మ ,ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. లాల్య నాయక్, డా. భాస్కర్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ట్యూటర్ అనురాధ ,నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం



**మాడుగుల జూన్ 6 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోద మాంబా కాలనీ లో గురువారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మణి స్వామి దంపతుల సహకారం తో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జరుగుబిల్లి అప్పయ్య శాస్త్రి ఆధ్వర్యం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, జూన్ 5 నవభూమి :**వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మారుతీ నాయుడు, నగర కార్యదర్శి రంగారెడ్డి, వాలంటీర్ విభాగం నగర కార్యదర్శి జగపతిబాబు,జిల్లా మైనార్టీ విభాగం కార్యదర్శి భుడెన్ లు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు.పార్టీ బలోపేతంలో యువజన విభాగం ఎంతో కీలయమని పేర్కొన్నారు.

## అద్దంకి చైతన్య బదిరుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం :

### చెవిటి, మూగ, మానసిక దివ్యాంగులకు ఉచిత విద్య, వసతి, భోజన సదుపాయాలు






**అద్దంకి, జూన్ 5 ( నవభూమి )** అద్దంకి పట్టణంలో పనిచేస్తున్న చైతన్య బదిరుల పాఠశాల 2025%-%26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను జరుగుచున్నాయి. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్ర మంగళవారం మీడియాతో మాట్లాడారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, చెవిటి, మూగ మరియు మానసిక దివ్యాంగులతో కూడిన బాలబాలికల కోసం ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచిత విద్యా సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు ఉచిత వసతి మరియు భోజన సదుపాయాలూ కల్పిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా చెవిటి, మూగ, మానసిక దివ్యాంగులు ఉన్న పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు వెంటనే అద్దంకి చైతన్య బదిరుల పాఠశాలను సంప్రదించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నందుకు మంచి గుర్తింపు పొందింది.అభ్యర్థనలు పంపించాల్సిన చిరునామా లేదా మరిన్ని వివరాల కోసం, ఆసక్తి ఉన్న వారు నేరుగా పాఠశాలను సంప్రదించవచ్చు.

## మర్రిపాడులో ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

### గ్రంథాలయం అధికారి డి నారాయణరావు

**మర్రిపాడు (నవభూమి) న్యూస్ :**పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించిన అనంతరం విద్యార్థుల్లో పఠన శక్తి సృజనాత్మక విలువలు పెంపొందించుకొనుటకై రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో ఏప్రిల్28వ తేదీ నుండి ఈనెల 6 వరకు 40 రోజులపాటు వేసవి విజ్ఞాన తరగతులు ఏర్పాటు చేసిన గ్రంథాలయం అధికారి నారాయణరావు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి బుధ గురువారాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యాలు అనగా పేపర్ క్రాఫ్ట్ డ్రాయింగ్ కథలు చెప్పడం క్విజ్ ఆటపాటలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్ శిక్షణ శిబిరాల నిర్వహణలో తనకు సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపా



# ప్రశాంత వాతావరణంలో డిఎస్సి పరీక్షలు



జెసి .టి నిశాంతి



**అమలాపురం. మే5.( నవభూమి ప్రతినిధి ):**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీఎస్సీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి అధికారులను ఆదేశించారు. అమలాపురం రూరల్ మండలం . బట్నపాలెంలో బివిసి ఇంజనీరింగ్ కళాశాల కాట్రేనికోన మండలం చెయ్యరు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష నిర్వహణ ఏర్పాటును ఆమె జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి గురువారం పరిశీలించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు యాజమాన్యాలకు తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 30 వరకు పట్నపాలెంలోని బి.వి.సి ఇంజనీరింగ్ కళాశాలలో ఏరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్లైన్ పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించు చూ నా మన్నారు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు 30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండు సెషన్ లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక్క సెషన్స్ కి 120 మంది చొప్పున బీబీసీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఒప్పో సెషన్ కి 170 మంది చొప్పున పరీక్షల రాష్ట్రాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పరీక్షలు ఆన్లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున కంప్యూటర్లు సాంకేతిక పరికరాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేసేలా కళాశాల యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య కన్నా 10% కంప్యూటర్లను అదనంగా ఉంచుకోవాలన్నారు పరీక్షలు జరిగే సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు అభ్యర్థులకు త్రాగునీరు అందించేలా కళాశాల ప్రాంగణాలలో చక్కని పారిశుధ్య నిర్వహించేలా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సహాయం కోసం వైద్య సిబ్బందిని అంబులెన్స్ను అందుబాటులో ఉంచాలన్నారు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ఆయా మార్గాలలో తగినన్ని బస్సులు నడపాలన్నారు పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ హామీల రెవెన్యూ అధికారులు జిరాక్స్ షాపులు మూసి ఉంచేలా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు పరీక్షలను సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గారి నియమించి హాల్ టికెట్స్ రూల్స్ లో చిన్న తప్పిదాలు ఉంటే సరైన గుర్తింపు కార్డులతో పరీక్షలకు అనుమతించి అనంతరం చేసి తప్పులను నివేదిక రూపంలో పాఠశాల విద్యా డైరెక్టర్ కు నివేదించేలా చర్యలు చేపట్టాలన్నారు ఇద్దరు డిప్యూటీ ఈవో స్థాయి అధికారులతో నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్లో పరీక్షల నిర్వహణ ను పర్యవేక్షించాలన్నారు అమలాపురంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి పరీక్షా కేంద్రానికి మార్గాన్ని చూపిస్తూ సైన్ బోర్డులను అమలాపురం ఆర్డీవో ఏర్పాటు చేయాలన్నారు సంబంధిత కళాశాలలో కళాశాల యాజమాన్యాలు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక టాయిలెట్లు వాష్రూములు ఏర్పాటు చేసేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు కనీసం ఒక గంట ముందు చేరుకోవాలని సూచించారు అమలాపురం కలెక్టరేట్లో ఉదయం 7:30 నుంచి సాయంత్రం 8 గంటల వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సమస్యలను పరిష్కించడానికి అమలాపురం జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లాలో పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులందరికీ జిల్లా యంత్రాంగం తరపున జాయింట్ కలెక్టర్ ఆల్ ది బెస్ట్ విషెస్ చెప్పారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ దస్త్రంపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలను పాటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు పరీక్షలు నిర్వహిస్తున్న రోజుల్లో పరీక్షా కేంద్రాలలో సబ్ ఇన్స్పెక్టర్లు ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షిస్తారని అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేటప్పుడు గుర్తింపు కార్డులను పూర్తిగా తనిఖీ చేయాలన్నారు ట్రాన్స్పోర్ట్ అధికారులు ఆటో యూనియన్ లతో మాట్లాడి పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను సరైన సమయానికి చేరుకునేలా ఆయా మార్గాలలో ఆటోలు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆడిషన్ ఎస్పి ఏపీ ప్రసాద్. అమలాపురం ఆర్డీవో కే మాధవి, డీఈవో షేక్ షలీమ్ భాష. సమగ్ర శిక్ష స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మమ్మీ. డిఎంహెచ్వో దుర్గారావు దొర. డిపిఓ శాంత లక్ష్మి. బి బి సి ఇంజనీరింగ్ కళాశాల చైర్పర్సన్ బి కృష్ణ సతీష్ .ప్రిన్సిపల్ టీవీ రామారావు ఎగ్జామినేషన్ సూపర్ ఇండియన్డెంట్ అడబాల కుమార్ శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ ప్రిన్సిపల్ రత్నం రాజు ఎగ్జామినేషన్ షిప్ సూపర్డెంట్ ఎం కృష్ణంరాజు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

◆ కోటి మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యం ◆ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటన అంటే మొక్కలు నరికారు













**అద్దంకి, జూన్ 5, (నవభూమి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. జే. పంగలూరు మండలంలోని చందలూరు గ్రామంలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశం ఇచ్చారు."ఈ ఏడాది కోటి మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి పర్యటనల కోసం మొక్కలు నరకడం పరమ దుర్మార్గం. మా ప్రభుత్వం మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకుంది," అని మంత్రి విమర్శించారు. ప్రజలందరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటాలని, ప్రతి గ్రామంలో మొక్కల నాటడం పండుగలా జరగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. "ఇది ప్రజారోగ్యానికి, భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప బహుమతి" అని పేర్కొన్నారు.ఇక, పర్యటనలో భాగంగా జనకవరం గ్రామంలో ఇటీవల మరణించిన రైతు కుటుంబాన్ని మంత్రి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. "రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది," అని భరోసా ఇచ్చారు.అదే విధంగా, తమ్మవరం గ్రామానికి వెళ్లి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పార్టీ కార్యకర్త వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి, వారికి ఆర్థిక సహాయం అందించారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని ఇన్సూరెన్స్ కవరేజీ పొందాలని సూచించారు.ఈమధ్యకాలంలో మరణించిన ఇతర పార్టీ కార్యకర్తల కుటుంబాలను కూడా మంత్రి పరామర్శించి, వారి కుటుంబాలకు ప్రభుత్వ, పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.


# పి-4 విధానం కార్యకలాపాలు బాపట్ల జిల్లాలో మొదలు



**బాపట్ల - నవభూమి :** పి-4 విధానం కార్యకలాపాలు బాపట్ల జిల్లాలో మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 విధానంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బంగారు కుటుంబాలలోని లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించేందుకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రత్యేక చొరవ చూపారు. ముందుకు వచ్చిన మార్గదర్శిలను అనుసంధానిస్తూ ఫలాలు బంగారు కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి-4 విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బాపట్ల జిల్లా నుంచి ప్రారంభించారు. ఏప్రిల్ నెలలో బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా పర్చూరు నియోజకవర్గ చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో పి-4 విధానానికి శ్రీకారం చుట్టారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఆర్థిక అభివృద్ధి చెందిన వారిని మార్గదర్శిలుగా ప్రభుత్వం గుర్తించింది. అత్యంత నిరుపేదరికంలో జీవనం సాగిస్తున్న వారిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసింది. బంగారు కుటుంబాలకు చేయూతనందించాలని మార్గదర్శిలను రాష్ట్ర ముఖ్యమంత్రి కోరడంతో పలువురు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో చిన్నగంజాం మండలం చిన్న గొల్లపాలెం గ్రామంలోని యల్లావుల అంకమ్మ భర్త వెంకట్రావు మృతి చెందడంతో ఆ కుటుంబం దయనీయస్థితిలోకి వెళ్లిపోయింది. ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన మార్గదర్శి విక్రమ నారాయణ అదే మండలానికి చెందిన వారే. యల్లావుల అంకమ్మ కుమారుడు యల్లావుల గణేష్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతుండగా ఉన్నత విద్యా ఫలాలను అందించడానికి మార్గదర్శి కుటుంబ చేతనందించింది. ఉప్పుగుండూరులోని ఆక్స్ ఫోర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ తరగతి విద్యనభ్యసించడానికి బాలుడు గణేష్ ని చేర్పించారు. మార్గదర్శిగా ఉన్న విక్రమ నారాయణ ఆ పాఠశాలకు రూ.50 వేలు ఫీజును చెల్లించి ప్రభుత్వం చేపట్టిన పి-4 విధానానికి శ్రీకారం చుట్టారు. మరి కొంతమందికి జీవనోపాధులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కు సమాచారం పంపారు. ఈ నేపథ్యంలో మార్గదర్శి విక్రమ నారాయణను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మార్గదర్శిలంతా బంగారు కుటుంబాలను ఆదుకోవాలి, అండగా నిలవాలని ఆయన కోరారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

### శుభాకాంక్షలు తెలిపిన ఏపీయూడబ్ల్యూజే బాపట్ల జిల్లా నేతలు





**విజయవాడ, బాపట్ల, జూన్ 5 (నవభూమి)** :ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ నూతన చైర్మన్‌గా ఆలపాటి సురేష్ కుమార్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవికి ఎంపికై బాధ్యతలు స్వీకరించిన సురేష్ కుమార్‌కు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) బాపట్ల జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి రాంబాబు, ఉపాధ్యక్షుడు ధర్మవరపు దుర్గాప్రసాద్, యూనియన్ సభ్యులు తుళ్లూరి సుభాష్ చంద్రబోస్, పంచేటి కృష్ణ తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మీడియా అభివృద్ధికి, జర్నలిస్టుల హక్కుల రక్షణకు ప్రెస్ అకాడమీ కీలక పాత్ర పోషించాలన్నారు. నూతన చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అనుభవం, దృఢత, దూరదృష్టితో అకాడమీ మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పత్రికా స్వాతంత్ర్యం, విలేకరుల శ్రేయస్సు కోసం ఆయన్ని ఎల్లప్పుడూ పూర్తి మద్దతుతో ముందుకు నడిపిస్తామని ఏపీయూడబ్ల్యూజే నేతలు తెలిపారు.

## పురుషోత్తపట్నం గ్రామంలో ఆలయ పున : ప్రతిష్ట కార్యక్రమం



**ఎటపాక-నవభూమి** :పురుషోత్తపట్నం గ్రామంలోని ఆలయ పున :ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజున మంగళ తోరణాలంకరణ, పంచ పల్లవ తోరణా అలంకరణ, గ్రామదేవతల ఆహ్వానం, విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం పంచగవ్యప్రాసన, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశ స్థాపన, యోగినీ క్షేత్రపాలక, వాస్తు నవగ్రహ, సర్వతోభద్ర మండపారాధనలు, వేద పారాయణం, అగ్ని మధనం, అగ్ని ప్రతిష్టాపన, లక్ష్మీ గణపతి హెూమం, నవగ్రహ హెూమం, జలాధివాసం, ప్రదోష కాలార్చన, మహా నివేదన, నీరాజనం మహా మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నకు గ్రామంలోని 15 జంటలు హెూమం దగ్గర కూర్చొన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


## వనం -మనం మన గ్రామాలలో ప్రతి ఒకరు మొక్కలు నాటాలి.. అది మనందరి భాధ్యత

### చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి



**చింతూరు-నవభూమి** :చింతూరు మండలం చిడుమూరు గ్రామపంచాయతీ లో పంచాయతీ ఆవరణలో చిడుమూరు పంచాయతీ సర్పంచ్ కాక అరుణకుమారి ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం కార్యక్రమానికి ముందు ప్రతిజ్ఞ చేసి మొక్క నాటడం జరిగింది. అలాగే ఈరోజు కార్యక్రమమును ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఒక మొక్కను నాటితే స్వచ్ఛమైన ఆరోగ్యం ఆక్సిజన్ సమతుల్యత కాపాడుతూ మానవజాతికి ఉపయోగపడుతుంది. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వివరించారు. ప్రతి ఒక్కరు వనరులను కాపాడాలని తాద్వారా ఆ వనరులను పెంచి ప్రకృతిని కాపాడాలని మాట్లాడటం జరిగింది.చిడుమూరు పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ రాబోయే బావితరానభవిష్యత్తులో వనరులు వన్యప్రాణులను కాపాడాలంటూ ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటండి మన ప్రకృతిని మనమే కాపాడాలని, మనకి బ్రతుకు నిచ్చేది మనకి నీడని ఇచ్చేది మనకి గాలి ఇచ్చేది చెట్టే అని అన్నారు. అలాగే జీవకోటిని కాపాడేది చెట్టు కనీసం ఒక్క మొక్క నాటి నాటిన మొక్క చెట్టుగా మారేవరకు పెంచి చెట్టును కాపాడితే అది మనని కాపాడుతుంది. రాబోయే తరానికి జీవ వాయువు అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి చిడుమూరు పంచాయతీ సెక్రెటరీ సోడే అభిలాష్ , పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కొర్స రాంబాబు, పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ సోడే కమలాక్షి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, పరిశుభ్రత కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం నంబర్ వన్



**గుంటూరు, జూన్ 5 ( నవభూమి)** గుంటూరు నగరం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మొహమ్మద్ ఖలీలుద్దీన్ తెలిపారు. ఈ అభివృద్ధికి ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ల నాయకత్వం కీలకంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.గత ఏడాది కాలంగా మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి నగరాన్ని ప్రగతిశీల దిశగా నడిపించారని ఖలీలుద్దీన్ తెలిపారు. అలాగే కేంద్ర ప్రాజెక్టుల ద్వారా నగరానికి భారీ నిధులు రాబట్టడంలో ఎంపీ పెమ్మసాని గారి కృషి ప్రశంసనీయమని అన్నారు.ప్రజలతో నిత్య అనుసంధానంలో ఉండే ఎమ్మెల్యే నసీర్ సమర్థవంతమైన పాలన వల్లనే నగరానికి కొత్త రూపు లభించిందన్నారు. ప్రజా సంఘాలు కూడా అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తున్నాయని ఖలీలుద్దీన్ తెలిపారు.



# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఆత్మకూరు నవభూమి జూన్ 5 :**ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స జరుగుతుండడంతో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.ఆత్మకూరు పర్యటనలో భాగంగా గండ్లవీడు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాద సమాచారం తెలుసుకున్న విక్రమ్ రెడ్డి వెంటనే జిల్లా వైద్యశాలకు వెళ్లారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడారు. ఆర్డీఓ పావని, జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ శేషారత్నం, వైద్యసిబ్బందితో రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం బాధాకరమని, గాయపడిన బాధితులకు ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి అధికారులు ఇలా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారితో ఫోన్ లో మాట్లాడారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామదేవత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి





**అనంతపురం జూన్ 12 నవభూమి :**పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలం బండ్లపల్లి గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, వేదమంత్రోచనాలతో డబ్బు వాయిద్యాలతో బాణాసంచాలు పేలుస్తూ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు, గ్రామ దేవతకు అర్చనా పూజా కార్యక్రమాలు నిర్వహించి హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ చాలా ప్రాముఖ్యత అని గ్రామ బొడ్రాయిలు ఆ ఊరి క్షేమముకై ప్రతిష్టిస్తారని భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలు మర్చిపోకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల హిందూ సంప్రదాయాన్ని బ్రతికించిన వాళ్ళు అవుతామని, పూర్వకాలంలో పెద్దలు గ్రామాల శ్రేయస్సు కొరకు గ్రామాన్ని భూత ప్రేత పిశాచాల పీడించబడకుండా అలాగే తమ గ్రామంలో ఎలాంటి అనారోగ్యాలు అంటువ్యాధులు రాకుండా ఉండేందుకై గ్రామ దేవతలను ప్రతిష్టించేవారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు సాలగ్గారు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సాంకోటి ఆదినారాయణ, మండల నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 1/70 చట్టానికి వ్యతిరేకంగా ఉన్న ఏ అక్రమ కట్టడాన్ని వదిలి పెట్టొద్దు

### అనిల్ కుంజా జేఏసీ రాష్ట్ర కార్యదర్శి



**కూనవరం నవభూమి :**5వ షెడ్యూల్ భూ భాగంలో,1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులు ప్రభుత్వం మరియు ఆదివాసుల భూములను కబ్జాలు చేసి మరియు డబ్బు ఆశ చూపించి అమాయకులైన వారి దగ్గర నుండి భూములు తక్కువ ధరలు కొనుగోలు చేసి, విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు కట్టి ఉంటే అధికారులకు అవి కనిపించడం లేదా? లేక చూసి చూడనట్లుగా నటిస్తున్నారా? లేకపోతే ఇంకేమైనా జరిగిందా? అనే సందేహాలు వస్తున్నాయని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా అధికారులను ప్రశ్నించారు. ఇన్నాళ్లకు కలెక్టర్ మరియు ప్రభుత్వం సొరవతో ఏజెన్సీ ని అభివృద్ధి చేయాలనే దృక్పథంతో రోడ్డును సైతం కబ్జా చేసిన గిరిజనేతరుల ఇల్లు మరియు షాపులను కూల్చివేయడం పట్ల హర్షంగా ఉందని,1/70 చట్టమున్న మా 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు ఎలాంటి హక్కులు లేకపోయినా అమాయక మా ఆదివాసులను అడ్డుపెట్టుకొని మమ్మల్ని దోచుకుంటున్న మీకు మా ప్రాంతంలో బ్రతికే అర్హత లేదని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుంజా హెచ్చరించారు.అధికారులు రోడ్ల కోసమే కాకుండా మా ప్రాంతంలో బహుళ అంతస్తు నిర్మాణాలు నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి భూములు ఇచ్చి బినాములుగా వ్యవహరిస్తున్న మా ఆదివాసుల పైన కూడా చర్యలు తీసుకోవాలని, పోలవరం ముంపులో ఉన్నటువంటి అక్రమ కట్టడాలకు ప్యాకేజీ నిలుపుదల చేయాలని అనిల్ డిమాండ్ చేశారు. గతంలో చింతూరు మండలం లో అనేక ఎల్ టి ఆర్ కేసులు పెట్టిన అధికారులు నోటీసుల ఇచ్చి చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకున్న అధికారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఆదివాసీ జేఏసీ గా డిమాండ్ చేస్తున్నాము.

## వైఎస్సార్సీపీ నాయకుడు భాస్కర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు నవభూమి జూన్ జూన్ 5 :**ఏఎస్ పేట మండలం చిరమన వైఎస్సార్సీపీ నాయకులు గోడా భాస్కర్ రెడ్డి తండ్రి రమణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా గోడా రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు పరామర్శించి భాస్కర్ రెడ్డికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**బాపట్ల- నవభూమి :** పర్యావరణ పరిరక్షణ భూలోపానికి విరుగుడు అని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రసన్న రాణి అన్నారు. గురువారం కళాశాల ఆవరణంలో, విద్యార్థుల బస్తి గృహ ఆవరణంలో క్రీడా ప్రాంగణ ఆవరణంలో పలుచోట్ల మొక్కల నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ విజయకుమార్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది డాక్టర్ జాకాబ్, డాక్టర్ విజయ ప్రకాష్, డాక్టర్ అక్షయ్ కుమార్, డాక్టర్ రాజేశ్వరి బోధ నేతల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




### ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

# పర్యావరణాన్ని పరిరక్షించటం మనందరి బాధ్యత

◆ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్



**బాపట్ల-నవభూమి :**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, హెూమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం,ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక దగ్గర నగరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఆప్కో చైర్మన్ డా. సజ్జల హేమలత, జిల్లా అటవీ శాఖ అధికారి కె. వినోద్ కుమార్, జిల్లా అధికారులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులు నగరవనంలో చెట్లను నాటారు. అనంతరం జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, మొక్కలను నరికి వేయడం వలన ప్రపంచంలో ఒక తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందని అదే గ్లోబల్ వార్మింగ్ అని ఆయన అన్నారు. గ్లోబల్ వార్మింగ్ వలన సునామి లాంటివి ఏర్పడ్డాయని అన్నారు. వర్షాకాలంలో ఎండలు, ఎండాకాలంలో వర్షాలకు కారణం గ్లోబల్ వార్మింగ్ అని ఆయన అన్నారు. భూమాత మానవునికి కావలసిన అన్ని సౌకర్యాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. మానవుడు స్వార్థంతో ఆ వనరులన్నింటినీ నాశనం చేస్తున్నాడని ఆయన అన్నారు. దానివలన వేడి పెరిగిపోతుందని,మంచు పర్వతాలు కరిగిపోతున్నాయని,సముద్రం మట్టం పెరిగిపోతుందని ఆయన అన్నారు. పర్యావరణంలో మార్పులు రావడం మొదలైనాయని ఆయన అన్నారు. దాని ప్రభావం మానవుడి మీద పడిందన్నారు. యునైటెడ్ నేషన్ లో సస్టైన్ డెవలప్మెంట్ రూల్స్ లో 17 సూత్రాలు ఉన్నాయని, అందులో ఏడు సూత్రాలు పర్యావరణ సంబంధించినవేనని ఆయన అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 2047 నాటికి వికసిత్ భారత్ ఏ విధంగా ఉండాలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ విధంగా ఉండాలో చెప్పారని ఆయన అన్నారు. భూమి మీద అడవులు 33 % ఉండాలని, భారతదేశంలో కేవలం 25 % మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 21% మాత్రమే అడవులు ఉన్నాయని ఆయన అన్నారు. బాపట్లలో కేవలం 9.84% మాత్రమే ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రాన్ని చక్కని వాతావరణంలో ఉంచేందుకు గ్రీన్ కవర్ కింద 2047 నాటికి 50% ఉండేందుకు చర్యలు తీసుకోవడానికి సూచన చేశారని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలను నాటాలని ఆయన తెలిపారు. ఆయన పోలీస్ శాఖలో పనిచేసేటప్పుడు 5 సంవత్సరాల్లో కోటి మొక్కలు నాటారని ఆయన తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ ద్వారా పాడైపోయిన వాతావరణాన్ని పూర్వ స్థాయికి తీసుకురావడానికి మొక్కలు నాటాలన్నారు. కార్యాలయాలు, పాఠశాలలో, రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాలలో,కాలువల దగ్గర మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో గ్రానైట్ తవ్వకాల కారణంగా ఆ ప్రదేశాలను గుంటలమయం చేశారని, ఆ ప్రాంతంలో మొక్కలు నాటాలని భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే అంశం తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని ఆయన అన్నారు.ప్లాస్టిక్ ని జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. దీనిని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ వలన నీటి కాలుష్యం తో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు. మన శరీరంలో కూడా ప్లాస్టిక్ చేరిపోయి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు రావడానికి



కారణం అవుతోందన్నారు.ఇది ఇలాగే కొనసాగిస్తే సహజ వనరులు పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని, ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగించే వస్తువులను వాడాలని ఆయన తెలిపారు.ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత కోసం విరివిగా చెట్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.మానవుడు పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు చెట్ల అవసరం ఉంటుందని ఆయన అన్నారు. చెట్లను నరకడం వలన గ్లోబల్ వార్మింగ్ వస్తుందని ఆయన తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ అంటే భూగోళం యొక్క సాధారణ ఉష్ణోగ్రత పెరుగుతుందని ఆయన తెలిపారు. 1850వ సంవత్సరంలో పారిశ్రామిక విప్లవం అనేది యూరప్ లో మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 3 డిగ్రీల పైగా భూమి ఉష్ణోగ్రత పెరిగిందని చెబుతున్నారని ఆయన అన్నారు. దీనికి పరిశ్రమలు కారణమైతే అడవులను నరికి వేయడం, పచ్చదనాన్ని తొలగించడం అనేది ప్రధానమైన కారణమని ఆయన అన్నారు. దీనిని తగ్గించుటకు పరిశ్రమలను తొలగించలేమని, అభివృద్ధి కావాలని ఆయన అన్నారు. మనం వాడుతున్నటువంటి బొగ్గును, బొగ్గును మండించడం ద్వారా విద్యుత్ సరఫరా చేయడాన్ని, డీజిల్ వినియోగాన్ని క్రమంగా తగ్గించుకుంటూ ఈరోజు మనం పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది, హాని కలగకుండా సోలార్, వింగ్, హైడ్రా, హైడల్ పవర్ కు వస్తున్నామని ఆయన తెలిపారు. పరిశ్రమల వలన పర్యావరణానికి హాని కలిగించకుండా పయనిస్తున్నామని ఆయన తెలిపారు. గ్లోబల్ వార్మింగ్





వల్ల సముద్రం ఎత్తు పెరుగుతుందని, మంచు పర్వతాలు కరిగిపోతున్నాయని, భూగోళం వేడెక్కుతుందని ఆయన అన్నారు. భూగోళం వేడెక్కకుండా ఉండాలంటే చెట్లని పెంచాలన్నారు. సముద్ర మట్టం పెరుగుట వలన సముద్రతీర ప్రాంతాలన్నీ ముంపుకు గురవుతున్నాయని, దీవులు మునిగిపోతున్నాయని ఆయన అన్నారు. చెట్లు నాటాలి, అడవులను పెంచాలన్నారు. యూరప్ లో వాతావరణం చాలా చల్లగా ఉంటుందని, గ్లోబల్ వార్మింగ్ వలన యూరప్ లో వాతావరణం లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. చెట్లను నరకడం వలన కరువు కాటకాలు ఏర్పడుతున్నాయని, మన స్వార్థం వల్ల పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామని ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో జీవనదులన్నీ ఎండిపోయే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితులను తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరు విరివిగా చెట్లు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన తెలిపారు. ప్రజలందరూ వారింట్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకల చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని తెలిపారు. సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలలో వేయాలని ఆయన తెలిపారు. కుళ్ళు శుభం ఉన్న వాటిని ఎరువు కింద తయారు చేసి పొలాలకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వస్తువులను కొనేవారికి అందజేసి ఆ మొత్తము స్వయం సహాయక సంఘాలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని 477 పంచాయతీలలో సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా మనందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ పర్యావరణం పై గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అటవీ శాఖ వారు జ్ఞాపికలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, స్వయం సహాయక గ్రూపు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### పి-4 మార్గదర్శిల నమోదులో

# బాపట్ల జిల్లాకు ప్రథమ స్థానం

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :** పి-4 మార్గదర్శిల నమోదులో బాపట్ల జిల్లా 60 శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి-4, యోగాంధ్ర, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.మార్గదర్శిలతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి పి-4 అమలుపై ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటి వరకు మూడు వేలమంది మార్గదర్శిలు పి-4లో నమోదైనట్లు చెప్పారు. బంగారు కుటుంబాలను మార్గదర్శిలు ఎంపిక చేసుకోవడం, దత్తత చూసుకోవడంపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో, తహసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్, వెలుగు ఏపీఎంలు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు. ముందుగా ఏడాది వార్షికాదాయం రూ.50 లక్షలకు మించి, చట్టబద్ధంగా పన్ను చెల్లించే వారినే మార్గదర్శిలుగా నమోదు చేయాలన్నారు. ముందస్తుగా బంగారు కుటుంబాలకు అవసరతలు, సహాయం ఎలా కావాలో, ఎలాంటి సహాయం కోరుతున్నారో గుర్తించి, మార్గదర్శిలతో అనుసంధానించాలన్నారు. తద్వారా మార్గదర్శిలు ఎలా సహాయం చేస్తున్నారో, బంగారు కుటుంబాలకు అవసరతలు తీరుతున్నాయా, మరి ఏదైనా అవసరం ఉందేమో అనే అంశాలపై దస్త్రాలలో పొందుపరచాలన్నారు. అలాగే మార్గదర్శిలు, బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ గ్రామ స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. బల్లికురవ, జెపంగులూరు మండలాలలో నూరు శాతం మార్గదర్శిల నమోదు పూర్తి చేయడంపై సదరు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యువ జనాభా పెరుగుదల కొరకు ఏపీలో పిల్లలను కనడంపై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రజాభిప్రాయ సేకరణ లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారత్ జిడిపి ఏడు శాతం ఉండటంతో ప్రపంచంలోనే నాల్గొవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. ఈ నేపథ్యంలో సంపదను సమకూర్చుకోవడానికి యువత కొరత ఉందన్నారు. అందుకే పిల్లల జననాల నిష్పత్తి పెరగాలన్నారు. తొమ్మిది ప్రశ్నలతో ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా నుంచి రెండు లక్షల మంది ప్రజల అభిప్రాయాలు తెలియపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించి అభిప్రాయాలను వెల్లడించేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ విధివిధానాలకు రూపకల్పన చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మడ అడవుల మొక్కలు నాటడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జులై నెలలో బాపట్ల జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఐటిసి కంపెనీ 80,000 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుండగా, ఆ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి 70 కిలోమీటర్ల బాపట్ల తీర ప్రాంతం వెంబడి మడ అడవుల మొక్కలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. 2029 సంవత్సరం నాటికి 30% పచ్చదనం పెరగడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. జిల్లాలో 3,300 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, అందులో 2,300 హెక్టార్లలో ఉద్యాన వన మొక్కలు నాటాలన్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ నర్సరీల ద్వారా 4.13లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచామన్నారు. సముద్రతీర ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 86 వేల ఎకరాలలో కేవలం మడ అడవుల మొక్కలు నాటాలని కేంద్రం మార్గ నిర్దేశం చేసిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో బాపట్ల జిల్లా నుంచి 5.24 లక్షల మంది ప్రజలు సభ్యులుగా నమోదయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మరొక 70 వేల మందిని సభ్యులను చేర్చాలని ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలలో బాపట్ల జిల్లా ఏడో స్థానంలో నిలిచిందన్నారు. ప్రతి గ్రామంలో యోగాంధ్ర ర్యాలీలు ఈనెల ఆరవ తేదీన నిర్వహించాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటివరకు 111 మంది ట్రైనర్లకు సమర్థంగా శిక్షణ ఇచ్చామన్నారు. మరో 79 మందిని ఎంపిక చేసి త్వరగా శిక్షణ పూర్తి చేయాలన్నారు. 2,800 ప్రాంతాలలో శిక్షణ నిర్వహించే వేదికలను ఎంపిక చేసినట్లు వివరించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, డ్వామా పిడి విజయలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, డిఇఓ పురుషోత్తమరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరూలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు నవభూమి జూన్ 5 :**ఆత్మకూరు మండలం గండ్లవేడు గ్రామంలో గురువారం జరిగిన ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్సీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు బావమరిది వివాహ వేడుకలకు ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు.గండ్లవీడు గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. నూతన వధువరూలైన చింతా చిన కామాక్షయ్య, అంజనీదేవి దంపతులను ఆశీర్వదించి కుటుంబసభ్యులుకు శుభాభినందనలు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.చేజర్ల మండలంలో..చేజర్ల మండలం మైపాటివారి కండ్రిక గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కర్నా వెంకటేశ్వరరెడ్డి సోదరుడు కర్నా వేణగోపాల్ రెడ్డి కుమార్తె శ్రీలక్ష్మి, హర్షవర్ధన్ ల వివాహం ఇటీవల జరగడంతో గురువారం నూతన దంపతులను ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశీర్వదించారు.మైపాటి కండ్రకలోని వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే నూతన వధువరూలను ఆశీర్వదించారు. కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వరరెడ్డి సోదరుడు కుమారుడు విజయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అతనిచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మాడుగులలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**మాడుగుల జూన్ 6 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం నెల కొంటుంది అని చెప్పారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ , జనసేన నాయకులు రొబ్బా మహేష్ , వి ఆర్ పి పాపయమ్మ , ఎన్ఆర్ఈజీఎస్ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# లాసెట్ రాసిన ఏబీవీ, ఎమ్మెల్యే సౌమ్య

**ఒంగోలు-నవభూమిబ్యూరో:** రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు గురువారం లాసెట్ పరీక్ష రాశారు. ఒంగోలు రైజ్ కాలేజీలో జరిగిన పరీక్షకు హాజరైన వెంకటేశ్వరరావు అనంతరం మీడియాతో మాట్లాడారు. లాయర్‌గా ప్రాక్టీస్ చేయడం కంటే కూడా న్యాయశాస్త్రం చదవాలనే ఆసక్తితో లాసెట్ రాసినట్టు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయనపై పలు అభియోగాలు మోపడంతో కోర్టులో ఆయన వాదనలను ఆయనే వినిపించారు.

**న్యాయశాస్త్రం చదవాలని..: ఎమ్మెల్యే సౌమ్య**

చట్టాలపై అవగాహన ఉంటే పాలనకు తోడ్పాటుగా ఉంటుందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం ఏపీ లాసెట్‌కు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, తన తండ్రి తంగిరాల ప్రభాకరరావు న్యాయవాదిగా పేదలకు సేవలందించారన్నారు. ఆయన స్ఫూర్తితో తాను న్యాయశాస్త్రం చదవాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.





## ఆర్మీ ఐ కార్డ్ ఇవ్వలేదని పోలీసులు సైనికుడిని కొట్టారు అనేది అవాస్తవం

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల గ్రామంలో ఒక సైనికుడిని కేవలం ఆర్మీ ఐ కార్డ్ ఇవ్వలేదనే కారణంతో కొట్టారు, హింసించారు అనే వార్త అవాస్తవం అని కొంత మంది అక్కడ స్థానిక మాజీ సైనికులతో మాట్లాడిన తరువాత తెలియ వచ్చింది. దయ చేసి ఎవరూ కూడా ఈ విషయం పై వేరే విధంగా ఆలోచించ వద్దు. ఉద్రేకాలకు పోవద్దు అని కోరుచున్నాను. ఆ యొక్క సైనికుని మీద ఆల్రెడీ కొన్ని కూడా కేసులు ఉన్నాయని, అదేవిధంగా కొంత కుటుంబ సమస్యలు కూడా ఉన్నాయి అని అవే కాక ఇంకా వేరే విషయాలలో కూడా అతను ఇన్వాల్వ్ అయి ఉన్నాడు అని తెలియ వచ్చింది. ప్రకాశం జిల్లా రాచర్ల విషయంలో చట్ట రీత్యానే చర్యలు తీసుకున్నారు కాబట్టి మాజీ సైనికులు అందరూ ఈ విషయాన్ని ఒదిలేసి ప్రశాంతంగా ఉండాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర కోరారు. అన్యాయంగా పోలీసులు ఎవరిని కొట్టరు. అందులోనూ క్రమశిక్షణ కలిగిన సైనికులకు గాని మాజీ సైనికులకు గాని సమాజంలో చాలా గౌరవం మర్యాదలు ఉంటాయి కనుక వాటిని నిలబెట్టుకోవలసిన బాధ్యత కూడా మన అందరి మీద ఉంటుంది అని ఆలోచన చేయాలి అని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. నిజంగా ఎక్కడైనా ఈ రాష్ట్రంలో సైనికునికి గాని మాజీ సైనికునికి గానీ అన్యాయం జరిగితే మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అండగా ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర భరోసా ఇచ్చారు.

## మున్సిపాలిటీకి డోజర్ కొనుగోలు



**బాపట్ల -నవభూమి :** బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశములు మేరకు మున్సిపల్ కమిషనర్ జి.ఆర్ రఘునాథరెడ్డి సారథ్యం రోడ్డు మార్జిను లు చదును చేయుటకు , ఇతర ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగమునకు సంబంధించి పట్టణంలో వివిధ పనులకు ఉపయోగపడు ట్రాక్టర్ డోజర్ ను కొనుగోలు చేశారు.


## కొబ్బరి, పొగాకు పంటలకూ బీమా

**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలోని కొబ్బరి, పొగాకు రైతులకు ఈ ఏడాది నుంచి పంటల బీమా వర్తించనున్నది. గతేడాది మామిడిని పంటల బీమాలోకి చేర్చిన రాష్ట్రప్రభుత్వం..కేంద్రం ప్రతిపాదనతో ఇప్పుడు కొబ్బరి, పొగాకును కూడా పంటల బీమా పరిధిలోకి తెచ్చింది. పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమాలో ఈ పంటలను చేర్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖతో ఎంపానల్ అయిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కొబ్బరి, పొగాకు పంటలకు బీమా అమలుకు టెండర్లు పిలిచింది. శుక్రవారం బిడ్లను ఖరారు చేయనున్నది. ప్రభుత్వ ఆమోదంతో అవార్డు నోటీసు జారీ చేయనున్నది. కొబ్బరి బీమా వర్తింపజేయడానికి 2025 ఖరీఫ్‌లో ఏడు జిల్లాల్లోని మూడు క్లస్టర్లు, పొగాకు(ఎఫసీవీ)కు 2025-26 రబీలో ఆరు జిల్లాల్లోని మూడు క్లస్టర్లను అర్హత ప్రాంతంగా గుర్తించింది. బీమా ప్రయోజనాల కోసం నోటిఫైడ్ ఏరియాల్లోని రైతులు, కౌలు సాగుదారులు వివరాలు నమోదు చేసుకోవాలి. ప్రీమియంలో తన వాటాను రైతు చెల్లిస్తే.. సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి.

## ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు మెరుగైన ప్రోత్సాహకాలు

### ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి కాటమనేని భాస్కర్

**తిరుపతి-నవభూమి:** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు, పరిశ్రమల స్థాపనకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాటమనేని భాస్కర్ అన్నారు. తిరుపతిలో గురువారం నిర్వహించిన ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీం (ఈసీఎంఎస్), ఏపీ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ ముసాయిదా, పెట్టుబడుల ప్రమోషన్ వర్క్‌షాపలో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం పాలసీకన్నా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మెరుగైన రాయితీలు, సదుపాయలు అందించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ వర్క్‌షాప్ నిర్వహించామన్నారు. ఇప్పటి వరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్‌ను మన రాష్ట్రంలో తయారు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు. 25 శాతం ఆ యూనిట్లను దక్షిణ రాయలసీమలో నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామికవేత్తలను కోరారు. ఇప్పటికే శ్రీసిటీలో 200కుపైగా పరిశ్రమలు ఉన్నాయని వివరించారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామన్నారు. అంతకుముందు కేంద్ర ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి సుశీల్‌పాల్ మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కోసం భారత ప్రభుత్వం పీఎల్ఐ, ఇతర ఇన్సెంటివ్స్ అందజేస్తోందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు తీసుకొస్తున్న పాలసీలు అమోఘమని పలువురు పారిశ్రామిక వేత్తలు కొనియాడారు.



### పేదవాడికి సంక్షేమ పథకాలు...

# రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

◆జనసేన నాయకులు విన్నకోట సురేష్ ..





**బాపట్ల - నవభూమి :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా బాపట్ల నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు..రాష్ట్రానికి సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయిన సందర్భముగా..జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలంలోని గణపవరం, నల్లమోతువారి పాలెం గ్రామాలలో మహిళలకు రంగవల్లులు పోటీలు నిర్వహించారు. రాష్ట్రానికి సుపరిపాలన మొదలైందని బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో ముందుగా కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.. టపాసులు పేల్చి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు..కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులు నెమరువేసుకున్నారు.. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ స్థానిక జనసేన పార్టీ నాయకులతో కలిసి విన్నకోట సురేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిలో జరిగిన సుపరిపాలన అంశాలు, అదే విధంగా గడిచిన వైసిపి హయంలో జరిగిన అరాచకాలు తెలియజేస్తూ వైకాపా పీడ విరగడైందని తెలియజేశారు.. రాక్షస పాలన అంతం పలికి ఏడాది పూర్తయిన సందర్భంలో దీపావళి పండుగలో నరకాసురుడు అనే వైకాపా ప్రభుత్వం పీడ విరగడైందన్న సంతోషంలో ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందనీ తెలిపారు... అరాచక పాలనకు చరమాంకం పలికి జూన్ 4 కు ఏడాది అని నియంత పోకడల నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందనీ అన్నారు.. గాడే తప్పిన వ్యవస్థలను చక్కదిద్ది పట్టలెక్కించి పాలనలో పరుగులు పెట్టించి, ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తూ అంధకారంలోకి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఇది మంచి ప్రభుత్వం అనే విధంగా సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు.. రాష్ట్రానికి సిద్ధించిన మహర్దశకు, అరాచక పాలన అంతానికి ప్రతీకగా టపాసులు కాల్చి దీపావళి లాంటి వేడుక చేసుకోవడం జరిగిందనీ తెలిపారు.. వైకాపా అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి సాధించలేదని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. కుటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుందని ఆయన తెలిపారు.. కుటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలంటే కుటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అడుగేస్తే నిర్బంధం... ప్రశ్నిస్తే కేసులు

◆ కూటమి ప్రభుత్వ పాలన పై మాజీ ఎమ్మెల్యే మేకపాటి కేంద్ర కారాగారంలో మాజీ మంత్రి కాకాణి తో మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ములాఖత్

**ఆత్మకూరు నవభూమి జూన్ 5 :**సంక్షేమం, అభివృద్ధి చేయండనీ ప్రశ్నిస్తే నిర్బంధం చేయడం ,హామిలు అమలు చేయమని అడిగితే కేసులు బనయించడం ఇది కూటమి ప్రభుత్వ ఏడాది పాలన అని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజాసంక్షేమాన్ని మరిచి ప్రతిపక్ష నేతలను, సోషల్ మీడియా యాక్టివిస్ట్ లపై రాజకీయ కక్ష తీర్చుకునేందుకే ఏడాది కాలం సరిపోయిందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని గురువారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం ములాఖత్ లో కలివారు. ఆనంతరం విక్రమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డిని కలసి ప్రస్తుత పరిస్థితులను వివరించడం జరిగిందన్నారు.ప్రజలే మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన కేసు అనవసరమనే విషయాన్ని అర్థం చేసుకున్నారని, ఎలాగైనా కాకాణిని అరెస్ట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఏ4గా పెట్టి అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరవుతుందని, చట్టం గోవర్ధన్ రెడ్డికి న్యాయం చేస్తుందన్న నమ్మకం మా అందరికి ఉందని పేర్కొన్నారు.




కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి ప్రతిపక్ష నాయకులను, సోషల్ మీడియా యాక్టివిస్ట్ లను అరెస్ట్ లతో ప్రారంభించి ఇప్పుడు ఉన్నతస్థాయి అధికారుల అరెస్ట్ వరకు వెళ్లిందని, ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో పనిచేసేందుకు అధికారులే కరువయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు.వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలో వైఎస్సార్సీపీ నాయకులే కాకుండా ప్రజలు సైతం స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వారు సైతం మా వెంట నడవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఇలాగే కొనసాగితే ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు వస్తుందని పేర్కొన్నారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, తోడేటి అశోక్ తదితరులు ఉన్నారు.

### ప్రజల సమస్యలపై దృష్టి మళ్లించేందుకు

# అధికార, ప్రతిపక్షాల 'నాటకాలు':

◆ఒంగోలు కాంగ్రెస్ నేత బి.ఆర్. గౌస్

**ఒంగోలు, జూన్ 5 ( నవభూమి) :**ఏడాది పరిపాలన పేరుతో అధికార, ప్రతిపక్ష పార్టీలు సంబరాలు, నిరసనలు నిర్వహిస్తూ ప్రజల అసలైన సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'వెన్నుపోటు దినోత్సవం'కి పిలుపునివ్వగా, అదే సమయంలో అధికార కూటమి 'సంవత్సరాల సంబరాలు' జరుపుకుంటూ ప్రజలకు ఏదో మేలు చేసినట్టు ప్రచారం చేసుకుంటోందన్నారు.గతంలో ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ రాష్ట్రానికి శాశ్వతంగా మేలు చేసే ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుల విషయాల్లో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి అనే పదం ప్రజలకు అందని కలగా మిగిలిపోయిందని, మూడు రాజధానుల పేరుతో ఒక్క రాజధాని కూడా అమలు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో భారీ భూ దోపిడీకి పాల్పడిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని చెప్పారు.ఇక ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రజలను మోసం చేసిందని గౌస్ ఆరోపించారు. "తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సులు, జాబ్ క్యాలెండర్, మహాశక్తి, అన్నదాత" వంటి పథకాలు ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు.



రాష్ట్ర ప్రజలు ఏడాది కాలంగా ఎదురుచూస్తూ విసిగిపోయారన్నారు.కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ కూడా ప్రత్యేక హోదా విషయంలో విఫలమైందని విమర్శించిన గౌస్, రాష్ట్రంలో శాంతిభద్రతలు కూడా రోజురోజుకు దిగజారిపోతున్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో అధికార, ప్రతిపక్షాలు కలిసి నాటకాలు ఆడుతున్నాయని, ప్రజల అసలు సమస్యలపై దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ హామీల అమలుకు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ప్రజలలో అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు చేపట్టనున్నట్లు గౌస్ ప్రకటించారు.

## ఏపీసీపీడీసీఎల్‌కు రూ.2400 కోట్ల బకాయిలు

### రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం: సీఎండీ

**గుంటూరు-నవభూమి:** రాజధాని అమరావతితో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో విస్తరిం చిన ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సంస్థకు రూ.2400 కోట్ల బకాయిలు ఉన్నట్టు ఆ సంస్థ సీఎండీ పుల్లారెడ్డి తెలిపారు. సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీ కృష్ణయాదవ్ గురువారం గుంటూరులో పర్యటించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీపీడీసీఎల్ పరి?ధిలో ఎక్కువగా గ్రానైట్, ఆక్వా, స్పిన్నింగ్ మిల్స్ తదితర భారీ పరిశ్రమలు ఉండటంతో బకాయిలు పేరుకుపోయాయన్నారు. రికవరీకి చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకం అమలుకు లక్ష్యాలు నిర్దేశించామని చెప్పారు. ఈ నెలలో 75 వేలు పీఎం సూర్యఘర్ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పీఎం సూర్యఘర్ కోసం రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించేందుకు సబ్ స్టేషన్ స్థాయిలో 33 కేవీ, 11 కేవీ ఇతర లైన్లను తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

## కొరియర్‌లో ఎండీఎంఏ డ్రగ్స్

### ముగ్గురు యువకుల అరెస్టు.. ఢిల్లీ నుంచి వచ్చినట్టుగా గుర్తింపు

**విజయవాడ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి కొరియర్ ద్వారా విజయవాడకు సరఫరా అవుతున్న డ్రగ్ వ్యవహారాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు బట్టబయలు చేశారు. ముగ్గురు యువకులను అరెస్టు చేసి, 33 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత, సెంట్రల్ ఏసీపీ కె.దామోదర్, పటమట ఇన్‌స్పెక్టర్ వి.పవన్‌కిశోర్ గురువారం ఈ కేసు వివరాలను విలేకరులకు వెల్లడించారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం సనత్‌నగర్‌కు చెందిన తిరుమలశెట్టి జీవన్‌కుమార్ అలియాస్ కిన్ను బీటెక్ చదువుకుని ఖాళీ ఉంటున్నాడు. విజయవాడ పటమట ఫన్ టైమ్స్ క్లబ్ వీధికి చెందిన బొంతు నితీషకుమార్ అలియాస్ బబ్బు డిగ్రీ పూర్తిచేసి వీసా కన్సల్టెన్సీలో ఉద్యోగం చేస్తున్నాడు. పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన తూలిమెల్లి తరుణ్‌ప్రసాద్ గంగూరులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. జీవన్‌కుమార్, నూజివీడుకు చెందిన మనోహర్ అనే యువకుడు ఇంటర్మీడియట్ వరకు కలిసి చదువుకున్నారు. తర్వాత మనోహర్ ఉత్తరప్రదేశ్‌లోని కాంట్రాక్టులు చేస్తున్న తన మేనమామ వద్దకు వెళ్లిపోయాడు. అక్కడి నుంచి విజయవాడకు వచ్చినప్పుడు ఎండీఎంఏ డ్రగ్ తెచ్చుకునేవాడు. ఆవిధంగా జీవన్ డ్రగ్ అలవాటు చేసుకున్నాడు. ఇదే క్రమంలో డ్రగ్ ఆర్డర్ కోసం నోయిడాకు చెందిన రింకు అనే యువకుడ్ని జీవన్‌కు మనోహర్ పరిచయం చేశాడు. ఆరు నెలలుగా జీవన్ నోయిడా నుంచి ఆర్డర్ ఇచ్చి ట్రాక్ ఆన్, డీటీడీసీ కొరియర్ సర్వీసుల ద్వారా డ్రగ్స్‌ను రప్పించుకుంటున్నాడు. ఇందుకోసం హైదరాబాద్‌లో తప్పుడు చిరునామాలు ఇస్తున్నాడు. ఫోన్ నంబర్ మాత్రం తనదే ఇచ్చాడు. డ్రగ్స్ పంపే వ్యక్తి ఎవరికీ అనుమానం రాకుండా గిఫ్ట్‌ప్యాక్‌లా పార్సిల్ చేస్తున్నాడు.
కొరియర్ సర్వీస్ డెలివరీ బాయ్స్ ఆ చిరునామాకు వెళ్లి ఫోన్ చేయగా విజయవాడ నుంచి జీవన్ బయలుదేరి వెళ్లి తీసుకునేవాడు. ఇలా హైదరాబాద్ నుంచి తీసుకొచ్చి ఎండీఎంఏను నితీషకుమార్‌కు ఇచ్చి అమ్మకాలు చేయిస్తున్నాడు. గుంటూరు జిల్లాలో ఉన్న ఓ డీమ్డ్ వర్సిటీ, విజయవాడ, కృష్ణా జిల్లాలో ప్రైవేటు ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు గ్రాము రూ.6 వేలకు విక్రయిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ39ఆర్‌పీ1404, ఏపీ40సీసీ4501 నంబరు గల ద్విచక్రవాహనాలపై ఎండీఎంఏను తీసుకొస్తుండగా రామవరప్పాడు రింగ్ వద్ద టాస్క్‌ఫోర్స్, పటమట పోలీసులు పట్టుకున్నారు. ఈ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి 33 గ్రాముల ఎండీఎంఏ, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## జగన్ జమానాలో రేషన్ అక్రమాలు

### ఐదేళ్ల అవినీతిపై విచారణ జరపాలి: లీలా మాధవరావు



**విజయవాడ-నవభూమి:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పంపిణీలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని రేషన్ డీలర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలామాధవరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్డుదారు లకు మెరుగైన సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునఃప్రారంభించడంపై జగన్ చేసిన విమర్శలను ఆయన గురువారం ఓ ప్రకటనలో తప్పుపట్టారు. 'టీడీపీ హయాంలో ప్రజాపంపిణీ వ్యవస్థ దేశంలోనే నంబర్ వన్‌గా ఉండేది. వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా దిగజార్చి పూర్తిగా భ్రష్టు పట్టించింది. రేషన్ అక్రమ రవాణాకు దోహదపడుతున్న రేషన్ వాహనాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ఎండీయూ ఆపరేటర్ల తరఫున వైసీపీ వకాల్తా పుచ్చుకుంది. నిధులు సమకూర్చి మరీ కోర్టులో పిటిషన్ వేయించింది. అవసరమైతే రేషన్ డీలర్ల సంఘం తరఫున మేంకూడా ఇంప్లీడ్ అవుతాం' అని తెలిపారు.

# మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**అనంతపురం, జూన్ 05 : నవ భూమి బ్యూరో :**ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించే మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెగా డీఎస్సీ - 2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ - 2025, టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్ ను జూన్ 6వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏడు కేంద్రాలలో మెగా డీఎస్సీ - 2025 నిర్వహించడం జరుగుతుండగా, అనంతపురం నగరంలో ఐదు కేంద్రాలు, గుత్తి, తాడిపత్రి పట్టణాల్లో ఒక్కో కేంద్రం చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం డిఆర్‌ఓని ఇంచార్జ్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లాలోని 7 పరీక్ష కేంద్రాలకు ఏడుమంది డిప్యూటీ కలెక్టర్లను ఇంచార్జ్ అధికారులుగా నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కలెక్టర్లు ప్రతిరోజు పరీక్ష కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేయాలని, తాను కూడా యాదృచ్ఛికంగా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తానన్నారు. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ ఉండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వివరాలు :- 1. శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రోటరీపురం, బుక్కరాయసముద్రం మండలం, అనంతపురం.- 2. అనంతలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఇటుకలపల్లి, ఎస్కేయూ, అనంతపురం.- 3. శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హంపాపురం, ఎన్.హెచ్7, అనంత పివిసి పైప్స్ వద్ద, రాప్తాడు మండలం, అనంతపురం.- 4. నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, ప్లాట్ నెంబర్ 50, 51, 8వ క్లాస్, చిన్మయ నగర్, ప్రసన్నాయన పల్లి, ఎల్ఆర్జి స్కూల్ వద్ద, అనంతపురం.
- 5. గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్.హెచ్44, గుత్యానంతపురం విలేజ్, పెద్దవడుగూరు మండలం, అనంతపురం జిల్లా, గుత్తి.- 6. శ్రీ సి.వి.రామన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, భారత్ పెట్రోల్ బంక్ వద్ద, అనంతపురం రోడ్డు, తాడిపత్రి.- 7. పివివికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రుద్రంపేట, సనప రోడ్, అనంతపురం.- లిఈ సమావేశంలో డిఆర్‌ఓ ఏ.మాలోల, డిఎస్పీ వెంకటేశులు, డిఈఓ ప్రసాద్ బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎంహెచ్ఓ కార్యాలయం ఏఓ గిరిజ మనోహర్ రావు, ఏపీఎస్ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

